## U-19-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## సాంఘికశాస్త్రం
## తెలుగు మీడియం
## పార్టు - ఎ & బి

తరగతి : 8 (గరిష్ఠ. మార్కులు : 80) సమయం : 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 పార్ట్ - ఎ సమయం: 2 గం॥లు.

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. $4 \times 2 = 8$

1. పటాలకు, చిత్రాలకు మధ్యగల తేడాలు ఏమిటి?
2. భారత రాజ్యాంగ ప్రవేశిక గురించి రాయండి.
3. మొబైల్ ఫోన్ల వల్ల కలిగే రెండు లాభాలు, రెండు నష్టాలు రాయండి.
4. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధానసమస్య భూగోళం వేడెక్కటం (Global warming) దీనియొక్క రెండు దుష్పరిణామాలు రాయండి.

### సెక్షన్ - II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. $5 \times 4 = 20$

5. వందేమాతర ఉద్యమం గురించి వివరించండి.

[ Turn Over

6. క్రింది పట్టికను పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సూర్యపుటము – భూవికిరణము


| క్ర.సం. | అంశం | గ్రహించు శక్తిశాతం | పరావర్తనం చెందే శక్తిశాతం |
|---|---|---|---|
| 1. | భూమి | 54 | 4 |
| 2. | మేఘాలు | 23 | 20 |
| 3. | వాతావరణం | 22 | 6 |

ఎ) పై పట్టిక ప్రకారం ఎక్కువ శక్తిని గ్రహించునది?

బి) అన్ని అంశాల ద్వారా మొత్తం ఎంతశాతం శక్తి పరావర్తనం చేయబడుతుంది?

7. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకులద్వారా ఋణాలు పొందడం మంచిదా? వడ్డీ వ్యాపారస్తుల ద్వారా ఋణం పొందడం మంచిదా? మీ సమాధానాన్ని సమర్థిస్తూ 4 వాక్యాలు రాయండి.

8. క్రింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) కర్కటరేఖ పై సూర్యకిరణాలు నిట్టనిలువుగా ప్రసరించే రోజు?

బి) సూర్యుడు ఎప్పటి నుంచి ఎప్పటి వరకు దక్షిణార్ధగోళంలో ఉంటాడు?

9. ఖనిజాలు దేశాభివృద్ధికి ఏ రకంగా తోడ్పడుతున్నాయి?

## సెక్షన్ – III

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.** **4 × 8 = 32**

10. ఎ) భారతదేశంలో ఎన్నికల విధానాన్ని వివరించండి.

**(లేదా)**

బి) భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ పాత్రను వివరించండి.


[ Contd... 3rd

11. ఎ) వరికోత యంత్రాన్ని ఇటీవల కాలంలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ యంత్రం వరిని కోస్తుంది, ధాన్యం నూర్పిడి చేస్తుంది. పోతపోసి గింజ – పొల్లును వేరుచేస్తుంది. ఈ యంత్రాన్ని వాడటం రైతులకు లాభమా? నష్టమా? వ్యాఖ్యానించండి.

(లేదా)

బి) పర్యావరణం, భద్రతా అంశాలను పట్టించుకోకుండా, ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకంటే ఎంతో ఎక్కువ మొత్తంలో ప్రైవేటు కంపెనీలు అడ్డూ, అదుపు లేకుండా గనులను తవ్వేస్తున్నాయి. ఇది పర్యావరణానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు ఎలా హానిచేస్తుందో వ్యాఖ్యానించండి.

12. (ఎ) భారతదేశ వార్షిక ఆహారధాన్యాల ఉత్పత్తి




పై పట్టిక ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ఎ) ఇవ్వబడిన గ్రాఫ్ ఏ అంశాన్ని తెలియజేస్తుంది?

(బి) ఏవేని రెండు ఆహారధాన్యాల పేర్లు రాయండి?

(సి) 1961 –75 సంవత్సరాల మధ్య ఆహారధాన్యాల ఉత్పత్తి ఎంత?

(డి) 1976–90 నుండి 1991–2009 మధ్య ఆహారధాన్యాల ఉత్పత్తి ఎన్ని టన్నులు పెరిగింది?

(లేదా)

(బి)

| సంవత్సరం | ప్రాముఖ్యత |
|---|---|
| 1931 | కరాచీ సమావేశం |
| 1937 | బ్రిటిష్ ఇండియాలో ఎన్నికలు |
| 1946, జూలై | రాజ్యాంగసభకు ఎన్నికలు |
| 1947, ఆగష్టు 15 | భారతదేశ స్వాతంత్ర్యం |
| 1947, ఆగష్టు 29 | రాజ్యాంగ రచనా సంఘం ఏర్పాటు |
| 1949, నవంబర్ 26 | రాజ్యాంగ సభచే రాజ్యాంగం ఆమోదం |
| 1950, జనవరి 26 | రాజ్యాంగం అమలులోకి రావటం |
| 1952 | తొలి సాధారణ ఎన్నికలు |

పట్టికను చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(1) రాజ్యాంగ సభకు ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?

(2) 1946 – 1950 సంవత్సరాల మధ్య జరిగిన సంఘటనలు ఏవి?

(3) భారత రాజ్యాంగం ఎప్పటి నుంచి అమలులోకి వచ్చింది?

(4) ఎవరి ఆమోదంతో రాజ్యాంగం అమలులోకి వచ్చింది?

13. Part – B లో మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో కింది అంశాలను గుర్తించండి.

ఎ) 1) పశ్చిమ బెంగాల్

2) కృష్ణానది

3) లక్నో

4) హైదరాబాద్

(లేదా)

బి) 1) అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం

2) భారత తూర్పు సరిహద్దు

3) వందేమాతర ఉద్యమం ప్రారంభమైన రాష్ట్రం

4) ఆంధ్రప్రదేశ్ రాజధాని

U-19-B

Marks: 

19 T (A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## సాంఘికశాస్త్రం

## తెలుగు మీడియం

## పార్టు - బి

తరగతి : 8 (గరిష్ఠ. మార్కులు : 20) సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణం | AS 1 | | | | | AS 2 | AS 3 | | AS 4 | | | AS 5 | | AS 6 | | | మొత్తం | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 32M | | | | | 8M | 12M | | 8M | | | 12M | | 8M | | | 80 | |
| ప్రశ్న సంఖ్య | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 6 | 12 | 4 | 7 | 30-31 | 8 | 13 | 3 | 9 | 32-33 | 33 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తము | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .............................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $20 \times 1 = 20$

14. అల్ఇద్రిసి పటాలు ఏ భాషలో గలవు? ( )

ఎ) గ్రీకు బి) ఇటాలియన్ సి) ఫ్రెంచి డి) అరబిక్

15. ధృవ ప్రాంతాల కంటే భూమధ్యరేఖవద్ద వేడిగా ఉండుటకు కారణం? ( )

ఎ) భూమధ్యరేఖ సూర్యునికి దగ్గరగా ఉండటం

బి) భూమధ్యరేఖపై సూర్యకిరణాలు నిట్టనిలువుగా ప్రసరించుట

సి) భూమధ్యరేఖ వద్ద సౌరశక్తి చెల్లాచెదురు కావటం

డి) ధృవప్రాంతాలు మంచుతో కప్పబడి ఉండటం

16. ఎస్కిమోలు వేటకు ఉపయోగించు పడవలు ( )

ఎ) హార్పూన్ బి) ఉమాయక్స్ సి) స్లెడ్జి డి) ఇగ్లూ

Turn Over

17. కింద ఇచ్చిన సమాచారం ఏ రకపు అడవులకు సంబంధించినది?
    1. వృక్షాలు మధ్యస్థమైన ఎత్తును కల్గి ఉంటాయి.
    2. సంవత్సరంలో ఒకసారి ఆకులు రాలుస్తాయి.
    3. ఒకే రకానికి చెందిన వృక్షాలుంటాయి.
    ఎ) సతతహరిత అడవులు బి) ఆకురాల్చు అడవులు
    సి) సముద్రతీరపు చిత్తడి అడవులు డి) ముళ్ళ అడవులు ( )
18. సిరామిక్ వస్తువుల తయారీకి ముడిసరుకుగా ఉపయోగపడేది? ( )
    ఎ) బైరెటీస్ బి) ఆస్బెస్టాస్ సి) క్రోమియం డి) ఫెల్డ్‌స్పార్
19. ఖుద్‌కాస్త్ అనగా ( )
    ఎ) జమీందారుల నివాసాలు బి) జమీందారుల సొంతభూమి
    సి) కౌలురైతుల భూమి డి) జమీందారులు వసూలు చేసే శిస్తు
20. క్రింది సంఘటనలను వరుస క్రమంలో అమర్చండి. ( )
    1) భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన 2) సిపాయిల తిరుగుబాటు
    3) వందేమాతర ఉద్యమం 4) మొదటి ప్రపంచ యుద్ధం
    ఎ) 2, 1, 3, 4 బి) 3, 4, 1, 2 సి) 1, 3, 2, 4 డి) 4, 1, 2, 3
21. కింది వానిని జతపర్చండి. ( )
    (a) చంపారన్ సత్యాగ్రహం (1) బంకించంద్ర ఛటర్జీ
    (b) భారత జాతీయ సైన్యం (2) బాలగంగాధర్ తిలక్
    (c) హోమ్‌రూల్ ఉద్యమం (3) సుభాష్ చంద్రబోస్
    (d) వందేమాతరం (4) మహాత్మాగాంధీ
    ఎ) a-3 b-2 c-1 d-4 బి) a-3 b-1 c-2 d-4
    సి) a-1 b-3 c-2 d-4 డి) a-4 b-3 c-2 d-1
22. పోలింగ్ అధికారుల నియామకం, పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు తర్వాత జరిగే ప్రక్రియ ( )
    ఎ) తుది జాబితా ప్రకటన బి) ఫలితాల ప్రకటన
    సి) ప్రభుత్వ ఏర్పాటు డి) నామినేషన్ల ఉపసంహరణ
23. "యంగ్ ఇండియా" పత్రికను ప్రారంభించినవారు? ( )
    ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
    సి) గాంధీజీ డి) జవహర్‌లాల్ నెహ్రూ
24. క్రింది వానిలో సమాఖ్య వ్యవస్థ లక్షణం కానిది? ( )
    ఎ) రాష్ట్రాల కలయిక బి) అధికారాల విభజన
    సి) చట్టసభలకు జవాబుదారీతనం డి) ఏకపౌరసత్వం

[ Contd... 3rd

25. పటంలో గడ్డిభూములను ఏ రంగుతో సూచిస్తారు? ( )
ఎ) ముదురు ఆకుపచ్చ బి) లేత ఆకుపచ్చ
సి) ముదురు ఊదా డి) లేత ఊదా

26. శ్యామ్ స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసేటప్పుడు తన డెబిట్ కార్డు ద్వారా డబ్బు చెల్లిస్తున్నాడు. అప్పుడు శ్యామ్ తన ఖాతాలో సరిపడా డబ్బు లేదన్న విషయం తెలుసుకున్నాడు. ఈ స్థితిలో శ్యామ్ ఫోన్ కొనుగోలుకు ఉపయోగించుకోదగిన బ్యాంకింగ్ సౌకర్యం ఏది? ( )
ఎ) ఎ.టి.ఎమ్. బి) డెబిట్‌కార్డు సి) క్రెడిట్‌కార్డు డి) ఇంటర్నెట్ బ్యాంకింగ్

27. ప్రకాశవృత్తం అనునది ( )
ఎ) భూమిని ఉత్తర, దక్షిణ అర్ధగోళాలుగా విభజిస్తుంది.
బి) భూమిని పూర్వ, పశ్చిమార్ధగోళాలుగా విభజిస్తుంది.
సి) భూమిని వెలుతురు, చీకటి అను రెండు అర్ధభాగాలుగా విభజిస్తుంది.
డి) భూమిని వివిధ ఉష్ణోగ్రతా మండలాలుగా విభజిస్తుంది.

28. సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం ( )
ఎ) 1905 బి) 1911 సి) 1920 డి) 1930

29. ఎన్నికల్లో అనుచిత ప్రవర్తనగా దీనిని చెప్పవచ్చు. ( )
ఎ) ఎన్నికల ప్రచారం చేయటం బి) స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయడం
సి) వ్యక్తిగత దూషణలు చేయటం డి) అనుమతించిన ఖర్చుపెట్టడం

30. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్యపథకం ( )
ఎ) ఆరోగ్య శ్రీ బి) స్వచ్ఛ సర్వేక్షణ్
సి) ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన డి) ఆయుష్మాన్ భవ

31. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖామంత్రి ( )
ఎ) శ్రీ యనమల రామకృష్ణుడు బి) శ్రీ గంటా శ్రీనివాసరావు
సి) శ్రీ నారా లోకేష్ డి) శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు

32. కాటన్ దొరను ప్రజలు ఆరాధిస్తారు. ఎందుకంటే? ( )
ఎ) రైతులకి ఋణమాఫీ చేయటంవల్ల
బి) రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టడంవల్ల
సి) గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించటం వల్ల
డి) నదుల అనుసంధానం చేయటంవల్ల

33. క్రింది వానిలో పునరుద్ధరించబడే వనరుగా దేనిని చెప్పవచ్చు? ( )
ఎ) చమురు – ఒక బ్యారెల్ తయారవడానికి 8 మిలియన్ సంవత్సరాలు పడుతుంది.
బి) బొగ్గు – ఒక టన్ను తయారవడానికి 4 మిలియన్ సంవత్సరాలు పడుతుంది.
సి) సౌరశక్తి – భూమిని చేరడానికి 8 నిమిషాల సమయం పడుతుంది.
డి) మీథేన్‌వాయువు – సముద్ర గర్భంలో ఏర్పడటానికి 7 వేల సంవత్సరాలు పడుతుంది.

**U-19-B**

DISTRICT COMMON EXAMINATION BOARD

Name.................. Section .......... No. ........

